# ఆకాశం ఏనాటిదో.. అనురాగం ఆనాటిది

**చిత్రం: నిరీక్షణ (1986)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ల ల ల లాలలలా..

ల ల ల లాలలలా..

లలల లలాల లలలల.. లలల లాలాల

ఆకాశం ఏనాటిదో.. అనురాగం ఆనాటిది

ఆకాశం ఏనాటిదో.. అనురాగం ఆనాటిది

ఆవేశం ఏనాడు కలిగెనో.. ఆనాడే తెలిసిందది

ఆవేశం ఏనాడు కలిగెనో.. ఆనాడే తెలిసిందది

ఆకాశం ఏనాటిదో.. అనురాగం ఆనాటిది

ఆకాశం ఏనాటిదో.. అనురాగం ఆనాటిది

**చరణం 1:**

ఏ పువ్వు ఏ తేటిదన్నది ఏ నాడో రాసున్నది..

ఏ ముద్దు ఏ మోవిదన్నది ఏ పొద్దో రాసున్నది..

బంధాలై పెనవేయు వయసుకు అందాలే దాసోహమనగ..

మందారం విరబూయు పెదవులు మధువులనే చవిచూడమనగ!!

పరువాలే.. ప్రణయాలై

స్వప్నాలే..స్వర్గాలై

ఏన్నెన్నో శృంగార లీలలు కన్నుల్లో రంగేళి అలదెను!!

ఆకాశం ఏనాటిదో.. అనురాగం ఆనాటిది

ఆవేశం ఏనాడు కలిగెనో.. ఆనాడే తెలిసిందది

ఆకాశం ఏనాటిదో.. అనురాగం ఆనాటిది!!

## చరణం 2:

ఏ మేఘం ఏ వాన చినుకై చిగురాకై మొలకెత్తునో??

ఏ రాగం ఏ గుండె లోతున ఏ గీతం పలికించునో??

హృదయాలే తెరతీసి తనువుల కలబోసి మరపించమనగ..

కౌగిలిలో చెర వేసి మదనుని కరిగించి గెలిపించమనగ!!

మోహాలే.. దాహాలై

సరసాలే.. సరదాలై

కాలాన్నే నిలవేసి కలలకు ఇవ్వాలి వెలలేని విలువలు!!

ఆవేశం ఏనాడు కలిగెనో.. ఆనాడే తెలిసిందది!!

**లాల లలలల లలలల లాలా లల లల లలలా..**

**లలలల లలలల లలలల లలలల లలలలలా..**

**లాల లలలల లలలల లాలా లల లల లలలా..**